మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 29 సెప్టెంబరు 2024 పేజీలు 8

# పాలమూరును మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి.

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. ఇందుకుగాను అన్ని కళాశాలలు, విద్యాసంస్థల్లో వర్క్ షాపులు నిర్వహించాల్సిందిగా ఆమె ఆదేశించారు. వచ్చే గురువారం నుండి ఒక కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించాలని ఆమె చెప్పారు. శనివారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇకపై ప్రతి నెల మాములు సమీక్ష సమావేశం నిర్వహించకుండా,వచ్చే నెల నుండి ప్రతి గురువారం ఒక కళాశాలలో గంటన్నర పాటు వర్క్ షాప్ నిర్వహించాలని అన్ని కళాశాలలు, పాఠశాలల్లో మత్తు పదార్థాల వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ,అలాగే విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలవంటివి నిర్వహించాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలని, ప్రత్యేకించి కళాజాత ద్వారా అవగాహన కల్పించాలని, ఇదే సమయంలో యువ టూరిజం క్లబ్బులకు అవగాహన కల్పించాలని చెప్పారు . ఆరోజు తనతోపాటు, జిల్లా ఎస్ పి, అదనపు కలెక్టర్లు,అదనపు ఎస్ పి, జిల్లాలోని ముఖ్యమైన అధికారులు ఆ కళాశాలకు వెళ్లి అవగాహన చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చేనెల 17న పాలమూరు విశ్వవిద్యాలయంలో, 24 న నర్సింగ్ కళాశాలలో కార్యక్రమాలను నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. స్థానిక సంస్థల ఆధనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ,అదనపు ఎస్పి రాములు నాయక్,ఆర్ డి ఓ నవీన్ ,డిఈఓ రవీందర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రేపటి నుండి మండల స్థాయిలో పకడ్బందీగా ప్రజావాణి కార్యక్రమం

- ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు చర్యలు
- మండల స్థాయి ప్రజావాణితో ఫిర్యాదుదారుల ప్రయాణ ఖర్చులు, తగ్గి సమయం ఆదా అవుతుంది
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: ఫిర్యాదుదారులకు వ్యయ, ప్రయాసలను తగ్గించి వారు ఉన్నచోటనే వారి ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఈ సోమవారం నుండి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని మండలాలు జిల్లా కేంద్రానికి దూరంగా ఉండడం, ఫిర్యాదుదారులు ప్రయాణ ఖర్చులు పెట్టుకొని జిల్లా కేంద్రానికి రావడం ఫిర్యాదుదారులకు ఇబ్బందికరమని భావించి ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇకపై ప్రతి సోమవారం సంబంధిత మండలాలలో తహసిల్దార్, ఎంపీడీవోల పర్యవేక్షణలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ,ఎంపీడీవో కార్యాలయంలో ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం ఉంటుందని, అయితే ఎంపీడీవో కార్యాలయాలు లేని కౌకుంట్ల, మహమ్మదాబాద్ ,మూసాపేట్ మండలాలలో మాత్రం తహసిల్దార్ కార్యాలయం లో ఉంటుందని, రాజాపూర్ లో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఇదే విషయాన్ని ఆయా మండలాలలో ప్రజలకు విస్తృతంగా తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని ఆమె మండల అధికారులను ఆదేశించారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీ ఓలు, ఎంఈఓ లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు, ఏపీఎంలు, ఏపీవోలు, సర్వేయర్లు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ,మిషన్ భగీరథ ,ఎలక్ట్రిసిటీ తదితర శాఖల అసిస్టెంట్ ఇంజనీర్లు, ఫారెస్ట్ బీట్ అధికారులు,ఉద్యాన ,ఇతర అన్ని శాఖల మండల స్థాయి అధికారుల తోపాటు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి అక్కడికక్కడే సమస్యను పరిష్కరించాలని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని, అలాగే ఫిర్యాదు పై తీసుకున్న చర్యను ఫిర్యాదు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజావాణి నిర్వహించే చోట ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ,అవసరమైతే ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదును సమర్పించేందుకు ఫిర్యాదును రాసిచ్చే ఏర్పాటు సైతం చేయాలని చెప్పారు. ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఆ విషయాన్ని సైతం ఫిర్యాదు దారుకి తెలియజేయాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే అలాంటి ఫిర్యాదుదారులు 15 రోజుల తర్వాత జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి రావాలని ఆమె సూచించారు .ప్రతి ఫిర్యాదు దారుకు ఫిర్యాదు స్వీకరించినప్పుడు రసీదు ఇవ్వాలని, లేదా ఆన్లైన్ ఐడి నెంబర్ ను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని ,ప్రజావాణి ఫిర్యాదులపై వారం చివర్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం సాయంత్రం పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి గ్రామాలలోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ,ఒకవేళ ఎవరైనా ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** హన్వాడ మండలంలోని, మాదారం గ్రామంలో 8 లక్షల రూపాయలతో నూతన గ్రంథాలయ భవనానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం అభయహస్తం పథకం ద్వారా రూ:500/- లకే సబ్సిడీ సిలిండర్లు అందించే పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యశోద, పిఆర్ ఎఇ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రఘుపతి రెడ్డి, యాకమయ్య, బాల్ రెడ్డి, ఎల్లయ్య, నవనీత, వెంకట్ రాములు గౌడ్, గోపాల్ యాదవ్, యాదవ్ సంఘం అధ్యక్షులు నాగయ్య యాదవ్ , పంచాయతీ కార్యదర్శి వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లా యువజన ,క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్‌లో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై యువజన ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చూసి ప్రారంభించారు. స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జానపద కళాకారులు రాములు, కళాకారుని పద్మాలయ లను శాలువాతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలను కలెక్టర్ తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఉపయోగపడతాయన్నారు. స్వామి వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు. విద్యార్థులు కేవలం విద్యయే కాకుండా క్రీడలు సాంస్కృతిక కళల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో వివిధ జానపద కళల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ సాధించేలా కృషి చేసి నాగర్ కర్నూల్ జిల్లాకు జాతీయస్థాయి లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. యువత వివిధ జానపద కళల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా తెలిపారు. యువజన ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. సేంద్రీయ పద్ధతుల్లో పెంచే కూరగాయలను నిల్వ ఉంచే పద్ధతులను కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. వివిధ జానపద నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం నాయక్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పాండు, డిఎస్ఓ రాజశేఖర్ రావు, జానపద కళాకారులు, పద్మాలయ రాములు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బాగుండాలంటే బాగా చదువుకోవాలి:

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** భవిష్యత్తు బాగుండాలంటే బాగా చదువుకోవాలి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారము హన్వాడ మండలం రామన్న పల్లి గ్రామంలో 41.05 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించి, ఆయన మాట్లాడారు. పాఠశాల నిర్వహణ విషయంలో పార్టీ లకు, రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని, గ్రామ ప్రజలంతా పాఠశాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రైవేటు కళాశాలల్లో చదివే విద్యార్థుల కే మంచి విద్య అందుతుంది అనే అపోహలు మనసులో నుంచి తొలగించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, కొత్తగా ఉపాధ్యాయుల నియామకం ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ తో పాటు మంచి పౌష్టికాహారం (మధ్యాహ్న భోజనం) అందిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రూ:500/- లకే సిలిండర్ అందించే అభయ హస్తం పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద, ఎంఇఓ గోపాల్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేష్, పిఆర్ ఎఇ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ , గోవిందమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై అచ్చన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, యం.ఆనందమ్మ కృష్ణార్జున, నవనీత , రఘుపతి రెడ్డి, యాదన్న యాదవ్, గోపాల్ , అంజయ్య, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
29 సెప్టెంబరు 2024

### బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగించాలి....

### జిల్లా బి జె పి సభ్యత్వ నమోదు కన్వీనర్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి...



**నర్వ మేజర్ న్యూస్:** గత ఇరవై రోజులనుండి నిరాటంకంగా కొనసాగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వచ్చేనెల 15 వ తారీకు వరకు ఆగకుండా కొనసాగించాలని తెలంగాణ బీజేపీ రాష్ట్ర శాఖ ఆదేశాలివ్వడం జరిగింది అని అన్నారు. అందులో భాగంగానే రేపు (29-09-2024) మక్తల్, నారాయణపేట మరియు కొడంగల్ నియోజకవర్గాల్లోని బీజేపీ సీనియర్ నాయకులూ, పదాదికారులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నారాయణపేట జిల్లా, మండల, భూత్ స్థాయి అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శ్యులు,ఇంచార్జీలు, కన్వీనర్లు, కో కన్వీనర్లు,మహిళామోర్చా, కిశాన్ మోర్చా , ఓబీసీ,యువ,ఎస్సీ,ఎస్టీ మరియు మైనారిటీ మోర్చాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇంచార్జీలు , శ్యక్తి కేంద్రాల ఇంచార్జీలు మరియు ప్రతి ఒక్క బీజేపీ కుటుంబ సభ్యుడు, ఆదివారం జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి మన్ కి బాత్ ప్రోగ్రాంలో పాల్గొనాలని తెలిపారు. అదేవిదంగా ప్రతి భూత్ స్థాయి కార్యకర్తలు/అధ్యక్షులు 100 మందిని, మండల అధ్యక్షులు ఇంచార్జీలు/కన్వీనర్లు మరియు నాయకులు 500 మందిని, జిల్లా స్థాయి ఆ పై నాయకులూ (మహిళలు %ఁ% పురుషులు) 1000 మందికి పైగా తమ యొక్క రిఫరల్ కోడ్ ద్వారా సభ్యత్వం చేయించాలని బీజేపీ రాష్ట్ర శాఖ ఆదేశాలివ్వడం జరిగింది అని తెలియజేశారు. మనకిచ్చినటువంటి లక్ష్యాన్ని ఒక సువర్ణ అవకాశముగా తీసుకొని, వచ్చేనెల 15-10-2024 వరకల్లా పూర్తి చేయాలనీ తెలిపారు.

### ధన్వాడ యువకుల ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర ఉద్యమంలో యువకులకు భగత్ సింగ్ ఆదర్శమని హిందు వాహిని ధన్వాడ మండల కన్వీనర్ సంద సంద రవి ముదిరాజ్ తెలిపారు, సంద రవి ముదిరాజ్ మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28న జన్మించారని, భారతదేశ స్వాతంత్ర సమరంలో విప్లవం వర్ధిల్లాలి అని నినాదాలు ఇచ్చింది భగత్ సింగ్ అని, భారత స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీలి, భగత్ సింగ్ వీరమరణం వృధా కాలేదు ఎందరో యువకులను భారత స్వతంత్ర దినోత్సవం వైపుకు మరలచింది భగత్ సింగ్ ఉరిశిక్ష తేది 23 మార్చ్ 1931 అమలు తర్వాత ఉత్తర భారత దేశంలో ఎందరో యువకులు బ్రిటిష్ ప్రభుత్వం గాంధీ కి విరుద్ధంగా ఆందోళన చేపట్టారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్, రవికుమార్ గౌడ్, ఎర్రగుంట్ల బాలరాజ్, అవిటి శ్రీశైలం,కుమ్మరి సాయి, లంగాల శివ గౌడ్, లంకాల శ్రీకాంత్, సాయిదేవా ముదిరాజ్, మురళి ముదిరాజ్, నవీన్ గౌడ్, వల్క్ సాయి ముదిరాజ్, సంద బాలరాజు ముదిరాజ్ త దితరులు పాల్గొన్నారు.

### బంద్ అయిన మిషన్ భగీరథ నీటి సరఫరా

**- తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రజలు పట్టించుకోని అధికారులు**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మిషన్ భగీరథ ఎంతో ప్రతిష్టంగా ప్రతి గ్రామానికి మంచి నీళ్ళ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసింది గత ఇరవై రోజుల నుండి మిషన్ భగీరథ నీటి సరఫరా పూర్తిగా నిలిచి పోయింది గత ఇరవై రోజుల నుండి త్రాగు నీళ్ళు లేక ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు దీంతో ప్రజలు తప్పని పరిస్థితిలో గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న వ్యవసాయ బోరు బావుల నుండి నీళ్ళు తెచ్చుకునే దుస్థితి నెలకొంది ఈ విషయమై ప్రజా ప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు కనీసం ఇన్ని రోజులు నీటి సరఫరా ఆగి పోయిన పట్టించుకునే పాపన లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ నీటి విషయంలో అధికారులు కానీ పాలకులు గానీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైన అధికారులు స్పంచింది తక్షణమే నీటి సరఫరా పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### సమాజంలో విద్యార్థులు మంచి అలవాట్లు కలిగి ఉండాలి:

### సబ్ ఇన్స్పెక్టర్ రమేష్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ ధన్వాడ యందు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ పాఠశాల యందు అవగాహన సమావేశాన్ని నిర్వహించి విద్యార్థులకు నేటి యువతలు ఉండే సామాజిక రుగ్మతలు అలవాట్లు విద్యార్థి దశలో ఉండవలసిన లక్షణాలు గురించి తగు జాగ్రత్తలు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా నిర్మాణం కావాలని విద్యార్థులకు ఉద్బోధించారు .ఇందులో పాఠశాల కరస్పాండెంట్ మరాఠి నారాయణ పాఠశాల హెచ్ఎం అన్నపూర్ణ ఉపాధ్యాయ బృందం, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తికి అసలు ప్రతిరూపం భగత్ సింగ్

**- నేటితరం విద్యార్థి, యువకులు భగత్ సింగ్ ఆదర్శాలను ముందుకు కొనసాగించాలి**

**- భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం**





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో స్థానిక మున్సిపాలిటీ పార్కు దగ్గర భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్సై వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ ఎస్సై గాయత్రి, సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఇలాంటి కార్యక్రమలు చాలా గొప్ప ఆలోచన అని నాయకులను అభినందించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అలీ, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి నరహరి మాట్లాడుతూ భగత్ సింగ్, ఉగ్గుపాలతో పాటు దేశభక్తి, విప్లవ భావాలు వంట పట్టించుకోని పెరిగిన గొప్ప విప్లవకారుడు. దేశం కోసం చిరునవ్వు చిందిస్తూ 23 ఎండ్లకే ఉరి కంబమెక్కి ఎంతో ఆదర్శప్రాయుడిగా నిలిశాడు. స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ జీవించింది అతి తక్కువ కాలమే అయినప్పటికీ, స్వాతంత్ర్య పోరాటంలో ధ్రువ తారాగ వెలిగాడు. తరాలు గుర్తు ఉండేలా పోరాట స్ఫూర్తి రగిలించాడు. అనునిత్యం ఈ దేశ ప్రజలు, మరీ ముఖ్యంగా యువత భగత్ సింగ్ నుండి అత్యంత స్ఫూర్తి పొందుతూనే ఉన్నారు. దేశంలో నేడు ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం, కార్మిక, కర్షక హక్కుల కోసం గొంతెత్తి నినదిస్తున్న పోరా టాల్లో, ప్రశ్నల రూపంలో భగత్ సింగ్ ఆలోచనలు సజీవంగానే ఉన్నవి కాబట్టి ఆ వీరుడి త్యాగానికి గుర్తుగా ప్రాణాలు ఇవ్వక పోయిన రక్తాన్ని ఇచ్చి ప్రాణధాతలుగా నిలవాలని ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ బ్రాంచ్ పోలీస్ శివకుమార్ యాపిల్ పండ్లను డోనేట్ చేశారు. హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ అధికారులు ఫ్రూటి జ్యూస్ డబలను అందించారు. శివ ఫ్లెక్స్ ప్రింటింగ్ చందు సర్టిఫికెట్ ప్రింటింగ్ సహాయాన్ని అందించారు. ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో 30 మంది యువకులు వారి యొక్క రక్తాన్ని డోనర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలరాజు,సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు, మోహన్,పవన్ కుమార్,నరేష్,మరియు జిల్లా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రమేష్, చంద్రశేఖర్, డి వై ఎఫ్ ఐ నాయకులు హనుమంతు, సోఫీ, స్టీల్ రాజు, కనుకప్ప, వెంకట్, భారత్, పవన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా వార్ల విజయకుమార్...



**కోస్గి మేజర్ న్యూస్:** నారాయణ పేట్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా కోస్గి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వార్ల విజయకుమార్ ను నియమించారు.శనివారం కోస్గి పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి నూతన చైర్మన్ గా ఎన్నికైన విజయకుమార్ కు నియామక పత్రం అందించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గుర్తింపును ఇస్తుందన్నారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విజయకుమార్ ఎంతగానో కృషి చేశారని అన్నారు.అంకిత భావంతో పనిచేస్తూ పార్టీ శ్రేయస్సు కు పాటుపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపును పార్టీ ఇస్తుందని తెలిపారు.అనంతరం నూతనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న తనకు తగిన గుర్తింపును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చారని,తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించి,నియామక పత్రం అందించిన నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా పార్టీ నాయకులు ,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం పార్టీ నాయకులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగులపల్లి %ఖ్రీుఎబశ్రీఎ%,రఘువర్ధన్ రెడ్డి, హరికుమార్, బెజ్జు రాములు,భీమ్ రెడ్డి,భానునాయక్,ఇద్రిస్, మాస్టర్ శ్రీనివాస్, బాలేష్,అసిఫ్,ఓంప్రకాశ్,వెంకటయ్య,ఆనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

### నేడే పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం మరియు “హరితస్వప్నం” పుస్తకావిష్కరణ

**పాలమూరు మేజర్ న్యూస్ :** పాలమూరు సాహితి ఆధ్వర్యంలో నేడు పాలమూరు సాహితి అవార్డు - 23 ప్రదానోత్సవం మరియు “హరితస్వప్నం” పుస్తకావిష్కరణ ఉంటుందని పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత పధ్నాలుగు సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితాసంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నది. 2023 సంవత్సరానికి గాను ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన “రాత్రి సింఫని” కవితాసంపుటి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూటపదహార్ల నగదు బహుమతిని అందజేయనున్నట్లు తెలిపారు. పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోగల కాళోజీ హాల్ లో ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా, పుస్తకావిష్కర్తగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ మాజీ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు హాజరు కానున్నారని , జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిథిగా ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, పుస్తక పరిచయాన్ని ప్రముఖ యువకవి బోల యాదయ్య చేస్తారన్నారు. అలాగే ప్రముఖ కవి, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి రచించిన “హరితస్వప్నం” కవితాసంపుటి పుస్తకావిష్కరణ ఉంటుందన్నారు. ప్రముఖ న్యాయవాది, కృతి స్వీకర్త బుర్రి వెంకట్రామారెడ్డి హాజరవుతారని, పుస్తక సమీక్షను ప్రముఖ కవి ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ చేస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవు లు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

# ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు





**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలిసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వచ్చే నెల మూడు నుంచి పన్నెండు వరకు జరిగే పూజ కార్యక్రమాలలో హాజరుకావాలని ఆహ్వాన పత్రికను స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి దంపతులకు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు అందజేసి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరడం జరిగింది, అలాగే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్యకి ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయం కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్, దొంత నరహరి,మనసాని నాగరాజ్, యువజన సంఘం వడ్వాట్ వెంకటేష్, చిగుళ్లపల్లి రాఘవేంద్ర, కొత్త సుజిత్,మనసాని కిరణ్, స్వామి, సంకలాపూర్ రఘు, కట్ట అశ్విన్,తిరుపల్, రంగనాథ్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుర్రం జాషువా జయంతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** కెవిపిఎస్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 129 వ జయంతిని స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు,రైతు సంఘం జిల్లా నాయకులు ఏ రాములు సిఐటియు రాష్ట్ర నాయకులు కే గోపాల్ తో కలిసి ముందుగా గుర్రం జాషువా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుర్రం జాషువా తన జీవితంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నాడని, కవిత్వాన్ని ఆధారం చేసుకుని మూఢనమ్మకాలపై తిరగబడ్డారని కొనియాడారు. నేటికీ సమాజంలో ప్రజలు మూఢనమ్మకాలకు బలవతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వినుకొండ సభలో పద్యాలు చదువుతుంటే తక్కువ కులం వాడిని సభలోకి ఎందుకు రాణించారని జాషువాని అవమానించారు. ఉత్తర భారత దేశంలో బిజెపి అధికారం ఉన్న రాష్ట్రాల్లో నేటికీ దళితులను, తక్కువ కులం వారని అవమానిస్తూ,దాడులు చేస్తున్నారన్నారు. జాషువా స్ఫూర్తితో, అంటరానితనం, వివక్షతకు వ్యతిరేకంగా, మూఢనమ్మకాలపై కెవిపిఎస్ ముందు నడవాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ టౌన్ అధ్యక్షులు ఆదివిష్ణు,సాయిబాబా, భరత్ పాల్గొన్నారు.

## అర్హులైన ఆదివాసి చెంచు గిరిజనులకు ఉచితంగా సర్టిఫికెట్లు, ఆర్డీవో మాధవి



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం నాడు ఆదివాసి చెంచు గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ సెంటర్ ను ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట ఆర్డిఓ మాధవి హాజరైనారు, ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పదర మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఆదివాసి చెంచు గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు, ఈ ప్రత్యేక సెంటర్ శని, ఆదివారాలలో రెండు రోజులు పనిచేస్తుందని ఆమె అన్నారు ఇందులో ఆధార్, కులము, ఆదాయము, లోకల్, బర్త్ తదితర సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పదర మండలంలోని వివిధ చెంచు పెంటలకు చెందిన అర్హులైన ఆదివాసి చెంచు గిరిజనలు అవసరమైన అన్ని సర్టిఫికెట్లను ఉచితంగా పొందాలని ఆర్డీవో మాధవి కోరారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ బాబు, ఎమ్మార్వై శేఖర్, ఎంపీడీవో బాలచందర్, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, ప్రవీణ్, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

### ఎస్ డి యం లా కాలేజీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భగత్ సింగ్ 117 వ జయంతి ని వనపర్తి పట్టణంలోని ఎస్ డి యం లా కాలేజీలో నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ న్యాయ విద్యార్థులు గోపాలకృష్ణ. అరవిందు శరత్.శేషన్న.లు మాట్లాడుతూ దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గుడి కొయ్యను ముద్దాడినని అని కొనియాడారు. భగత్ సింగ్ ఆశయం కోసం కృషి చేయాలని తెలిపారు. ఒక వ్యక్తిని ఇంకో వ్యక్తి దోపిడీ చేయకుండా సమ సమాజమే సోషలిజం లక్ష్యంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ నిలిచారని ఆయన అడుగుజాడల్లో యువతరం అడుగులు వేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో %వాణవీ% న్యాయ కళాశాల విద్యార్థులు. గోపాలకృష్ణ శరత్ అరవింద్. భరత్. శివకుమార్ యాదవ్.శేషన్న.హరినాథ్. సందీప్.డెవిల్ రాజు.సుభాష్.జాకీర్. కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ స్ఫూర్తిగా యువత ఉద్యమించాలి.




**అమరచింత, మేజర్ న్యూస్:** నిరుద్యోగ, ప్రజా సమస్యలపై యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పురపాలక వైస్ చైర్మన్ జిఎస్. గోపి పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో నెలకొల్పిన భగత్ సింగ్ విగ్రహానికి గోపి పూలమాలవేసి నివాళులర్పిస్తూ నివాళులు అర్పించారు. భగత్ సింగ్ 117 వ జయంతిని పురస్కరించుకొని గోపి మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి ఉరికోయ్యను ముద్దాడిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. యువతను ఉత్తేజం నింపి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని యువత ప్రజా సమస్యలపై, నిరుద్యోగ సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మద్యం, డ్రగ్స్ లాంటి దురలవాట్లకు దూరంగా ఉండి ఉద్యోగ ఉపాధి అవకాశాలకై ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి. రాఘవేంద్ర, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, సిఐటియు నాయకులు బుచ్చన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, విజయ్, డివైఎఫ్ఐ నాయకులు నెపోల్, కర్ణ, మోహన్, రవి, రాజు పాల్గొన్నారు.

### నవతరానికి మార్గదర్శి భగత్ సింగ్
### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** నవతరానికి మార్గదర్శి భగత్ సింగ్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. శనివారం దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలని దగ్గర స్వతంత్ర సమరయోధుడు విప్లవ కెరటం షాహీద్ భగత్ సింగ్ 117 వ జయంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాండర్స్ ( స్కాట్ )హత్య, పార్లమెంటులో బాంబు ప్రయోగం, ధైర్యంగా ఉరికాంబం ఎక్కడం గొప్ప త్యాగ ధనుడన్నారు. ఆయన జీవితం విప్లవాత్మకమైనదని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుడు బాల్చందర్, తెలంగాణ ఉద్యమకారులు గడ్డమీది గోపాల్, రాఘవేందర్ గౌడ్, వంటల వెంకటేష్,హాజీ భాయ్, కొత్త గొల్ల రామాంజనేయులు, ఉపేందర్ పాల్గొన్నారు.

## అశాస్త్రీయమైన సర్దుబాటు జి.ఓ.25 ను సవరించాలి

- ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులను నిలుపుదల చేయాలి
- బదిలీ కాబడి రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి
- యూఎస్పిసిజిల్లా స్టీరింగ్ కమిటీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులు 25 ను సవరణ చేయాలని,బదిలీ కాబడి రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి నూతన పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి మహబూబ్నగర్ జిల్లా స్టీరింగ్ కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద శనివారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ వెంకటేష్, కే. రవికుమార్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆదిత్య వెంకటేష్,టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమూద్ మాట్లాడుతూ జి. ఓ.25 ను సవరించిన తర్వాతనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు.బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని,బదిలీల పదోన్నతుల అప్పీల్లను సానుకూలంగా పరిష్కరించాలి,బోధనేతర పనుల నిమిత్తం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు నియమించాలన్నారు.ఆంగ్లము మరియు తెలుగు మీడియం ఉన్న పాఠశాల్లో ప్రతి సబ్జెక్టు కు ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో ఉండాలని డిమాండ్ చేశారు.అంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ విజయేంద్ర బోయి కి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నారాయణమ్మ,శ్రీశైలం,ఉమాదేవి,కనకమ్మ,శంకర్, ఖాదరయ్య, విజయలక్ష్మి, శివరాజ్, నరేష్, అజయ్, సంధ్యారాణి, కురుమయ్య, నాగమద్దిలేటి, వామన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం

### - సిపిఐ ఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్




**పాలమూరు మేజర్ న్యూస్ :** సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సామ్రాజ్యవాద విధానలతో అమెరికా దాని మిత్రదేశాలు చేస్తున్న దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అభ్యుదయ వాదులంతా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని కోరారు. అమెరికా చేస్తున్న దురాగతాలకు పాల్పడుతుందని, వెనుకబడ్డ దేశాల పైన ఆంక్షలు, శరతులు పెట్టి ఆయా దేశాల పైన వత్తిడికి పాల్పడుతుందని విమర్శించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.కురుమూర్తి మాట్లాడుతూ యువకుడైన భగత్ సింగ్ 17 సంవత్సరాల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం తన జీవితాన్నే త్యాగం చేశాడని,పార్లమెంటుపై పొగ బాంబు చేసి పారిపోవడానికి అవకాశం ఉన్న అక్కడే నిలబడి భారతదేశ్యానికి స్వాతంత్రం కావాలని ఇంక్విలాబ్ జిందాబాద్ నినదించాడని కొనియాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, వర్ధగాలన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు, మణికంఠ, భాస్కర్ పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమం కోసం 15 పాయింట్ల సూత్రాల కమిటీని ఏర్పాటు చేయాలి

### - ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా



**పాలమూరు మేజర్ న్యూస్ :** మైనార్టీల సంక్షేమం కోసం ప్రధానమంత్రి 15 పాయింట్ల సూత్రాల కమిటీని ఏర్పాటు చేయాలని అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ముహమ్మద్ జహంగీర్ బాబా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తమ సొసైటీ తరఫున శనివారం ప్రధానమంత్రి కార్యాలయానికి పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా విజ్ఞప్తి పత్రం పంపించినట్లు తెలిపారు. మైనార్టీ వ్యవహారాల ద్వారా దేశవ్యాప్తంగా కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని, 15 పాయింట్ల కార్యక్రమాన్ని కొనసాగించడానికి దేశవ్యాప్తంగా మైనార్టీల సంక్షేమం కోసం చర్యలు తగిన తీసుకోవాలని కోరారు. ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారికంగా 15 పాయింట్ల ప్రోగ్రాం కమిటీలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశం మొత్తం మీద పార్లమెంట్ నుంచి జిల్లా వరకు మైనార్టీల సంక్షేమం కోసం పనిచేస్తున్న సామాజిక కార్యకర్తలను కలుపుకొని 15.సూత్రాలు కమిటీలు వేయాలని, ముఖ్యంగా మైనార్టీలు ప్రస్తుతం దేశంలో ఉద్యోగ, రాజకీయాలు ,ఇతర రంగాలలో బలహీనంగా ఉన్నారని తెలిపారు. మైనార్టీల అభివృద్ధి కోసం పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని , మైనార్టీల అభివృద్ధి ద్వారానే దేశము అభివృద్ధి చెందుతుందని, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి. - ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్.



**అమరచింత, మేజర్ న్యూస్:** బ్రిటిష్ ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా ఉద్యమించి అతి చిన్నతనంలోనే ఉరి కంభం ఎక్కిన షహీద్ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతూబ్ పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండల పరిధిలోని కొంకనివాని పల్లెలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ యొక్క 117 వ జయంతిని నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్ పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన భగత్ సింగ్ యొక్క దేశభక్తి, త్యాగం చరిత్రలో స్థిరస్థాయిగా నిలుస్తుందని కొనియాడారు. సమాజంలో యువత పక్కదారి పట్టకుండా భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐవైఎఫ్ గ్రామ నాయకులు శ్రీను, రాంచేంద్రి, ఆంజనేయులు, రాజు, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ ఎస్ యు ఐ) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్ టి ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేష్, ఎన్ టి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. రాజేంద్ర ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ఫయాజ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు శివ, మనిరత్నం నవీన్, దేవి, రమేష్, నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుడ్ బాల్ కు ఎంపికైన ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి



ఎర్రవల్లి మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల్ జిల్లాలో జరిగిన 68వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి ఫుట్బాల్ అండర్ 17 బాల బాలికల విభాగం నందు శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని పి శరణ్య గౌడ్ రాష్ట్రస్థాయికి ఎంపిక అయింది. వచ్చేనెల అక్టోబర్ 3,4,5 నా జరగబోయే ఫుట్ బాల్ టోర్నమెంట్ కు పాల్గొనబోతుంది అని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో బిఎస్ ఆనంద్ డివైఎస్ఓ , పి.జితేందర్ సెక్రెటరీ ఎస్ జి ఎఫ్ , ఆనంద్ కుమార్ పి.డి , విజయ్ కుమార్ జిఎఫ్ఎ సెక్రెటరీ, పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందనలు తెలియపరిచారు.

## ఆర్టీసీ లాజిస్టిక్స్ సర్వీస్ పట్టణం నుండి మండలం వరకు -లాజిస్టిక్స్ ఏటీఎం ఇసాక్ బిన్ మహమ్మద్

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా పట్టణ మండల చుట్టూ పరిసరాల ప్రాంత ప్రజలు టిజిఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ నారాయణపేట డిపో ద్వారా మీకు ప్రతి పట్టణం నుండి మండలం వరకు అత్యవసర సరకు రవాణ కొరకై ప్రజా అవసరాలకు అనుగుణంగా బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని డిపో ఏటీఎం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట-9949889093 , కొస్గి-9949889093 , మద్దూరు-9642061688 , మరికల్ - 9948044771 , మక్తల్- 9000801416 , అప్పక్ పల్లి-6301451658 , నర్వ- 8985534669 , ధన్వాడ- 7661090313 , ఫోన్ నంబర్ లను సంప్రదించి. ప్రజలు విషయాన్ని గమనించి వస్తువును టిజిఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా బుకింగ్ చేయించుకొని తెలంగాణ,ఆంధ్ర, మహారాష్ట్ర మరియు కర్ణాటక రాష్ట్రాలలో ఆర్టీసీ యొక్క సేవలను పొందగలరని లాజిస్టిక్స్ ఏటీఎం ఇసాక్ బిన్ మహమ్మద్ తెలిపారు.

## వలస కూలీ మృతి



**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దొరేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ (50) గత కొన్ని రోజులుగా మహారాష్ట్ర నాసిక్ లో కూలీ పనిచేస్తున్నాడు శుక్రవారము పనికి వెళ్లి ఏడు అంతస్తుల భవనం నుంచి ప్రమాద వశాత్తూ క్రింద పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు,మృతునికి భార్య తో పాటు నలుగురు పిల్లలుండగా పెద్దకూతురుకు పెళ్ళి చేసారు.

## ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ హృదయ దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బందికి ప్రపంచ హృదయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ మునీర్ అహ్మద్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సూపర్వైజర్, ఏఎన్ఎమ్స్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసిస్ట్ ఆశలకు మరియు అటెండర్ వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఇందులో ప్రతి ఒక్క సిబ్బందికి బీపీ, షుగర్ హైట్ వెయిట్ లను పరీక్షించి, బీపి వ్యాధిగ్రస్తులు ఎనిమిది, ఇద్దరు షుగర్ పేషను గుర్తించి చికిత్స చేయడం జరిగింది. అదేవిధంగా సఫాయిమిత్ర ఆరోగ్య శిబిర్ కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ బుడ్డ మరి తాండ, హనుమన్ పల్లి మరియు పాత పల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించడం జరిగింది.

## మహిళ ఆత్మహత్యయత్నం అడ్డుకున్న పోలీసులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** కుటుంబంలో చిన్నపాటి గొడవలకు క్షనీ కావేషంలో తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. తాజాగా శుక్రవారం మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన వడ్డే అశ్విని భర్త రాములతో గొడవపడి తమ ముగ్గురు ఆడపిల్లలతో కలిసి మండల కేంద్ర సమీపంలోని వంతెన పైనుంచి తాను కుమార్తెలతో కలిసి వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నిస్తుండగా అటుగా పెట్రోలింగ్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, హోంగార్డు మల్లికార్జున్ లు ఆత్మహత్యయత్నానికి పాల్పడుతున్న మహిళను అడ్డుకొని రక్షించారు.అక్కడనే కుటుంబ సభ్యులను రప్పించి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి మహిళను కుటుంబ సభ్యులతో పంపించి వేశారు.మహిళా తో పాటు చిన్నారులను ఆత్మహత్యయత్నం నుంచి కాపాడిన పోలీసులను ఎస్సై తో పాటు మండల కేంద్ర ప్రజలు అభినందించారు.

## లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి కె. కుశ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జాతీయ లోక్ అదాలత్ ల సేవలను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను చట్టబద్ధంగా, శాంతియుతంగా సత్వరం పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి కె. కుశ ప్రజలకు సూచించారు. శనివారం గద్వాల కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా న్యాయమూర్తి కె. కుశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను ఒక పండుగలా భావించాలనీ, అందరూ తమ పెండింగ్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలిపారు. లోక్ అదాలత్ వేగంగా, తక్కువ ఖర్చుతో, రెండు పక్షాల మధ్య అంగీకారంతో వివాదాలను పరిష్కరించేందుకు ఉత్తమ వేదికని తెలిపారు. ఇరవై ఏళ్ళ తరబడి కోర్టులో కొనసాగే వివాదాలను రాజీ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని వివరించారు. కోర్టు వ్యవస్థపై పెండింగ్ కేసుల భారం తగ్గించడంలో జాతీయ లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రధానంగా వ్యవసాయ భూముల కొనుగోలులో వచ్చే వివాదాలు గురించి వివరిస్తూ, భూమి కొనుగోలు చేసే ముందు సర్వే చేయించడం, అలాగే రిజిస్ట్రేషన్ పూర్తి చేయించడం చాలా ముఖ్యమని తెలిపారు. భూమి కొనుగోలు విషయంలో అవగాహన లేకపోవడం వలన చాలా మంది వివాదాల్లో తలెత్తుతున్నాయని అందువల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "చట్టాలపై అవగాహన లేకపోవడం మినహాయింపు కాదని" అన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ప్రజలకు వివిధ సేవలు అందిస్తున్నామని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ కు నివేదన పంపి, అవసరమైన సహాయం అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జిల్లా కోర్టు పరిధిలో ఏర్పాటు చేసిన ఈ-సేవా కేంద్రంలో ప్రజలు ఫోన్ ద్వారా వారి కేసు స్థితిని తెలుసుకోవచ్చని, కోర్టుకు ప్రతిసారి వచ్చే అవసరం లేదని వివరించారు. కోర్టు సమాచారాన్ని సులభంగా ప్రజలకు అందించే ఈ సదుపాయం ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటివరకు 5,200 కి పైగా కేసులు విజయవంతంగా పరిష్కరించడం జరిగిందని, ఈ విజయానికి పోలీసు, బార్ అసోసియేషన్, బ్యాంకు ప్రతినిధులు ఎంతో సహకరించారని తెలిపారు. లోక్ అదాలత్ వేదిక ద్వారా ప్రజలు తమ వివాదాలను చట్టపరంగా, శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో వివాహ సమస్యలు, డబ్బు వివాదాలు, మరియు రాజీ ద్వారా పరిష్కారమైన కేసుల వారికి ప్రత్యేక అవార్డులు అందజేశారు. రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి రూ.8,85,000 రూపాయల పరిహారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పూజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ డి. ఉదయ్ నాయక్, బార్ అసోసియేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రఘు రామ్ రెడ్డి, సెక్రటరీ షాఫీహుల్లా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోదా చారి, సి.ఐ నాగేశ్వర్ రెడ్డి, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి. - సిఐ రాజేందర్ రెడ్డి




**నర్వ మేజర్ న్యూస్:** సైబర్ నేరాలు బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకులి శనివారం నర్వ మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో స్థానిక ఎస్సై కురుమయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు.ఏదైనా విద్యార్థులకు అపాయం కలిగినప్పుడు 100 కు కాల్ చేయాలని సిఐ తెలియజేసారు.అనంతరం విద్యార్థులు కచ్చితంగా సైబర్ నేరాలు మోసాలు పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరగాల పట్ల నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఆయన కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దు కొనాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. అందుకోసమే విద్యార్థి దశ నుండే సైబర్ నిరావాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు మంచిగా చదివి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ శిరీష, పోలీస్ సిబ్బంది రఘు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల మరింత భద్రత: ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామాలలో మరింత భద్రత, సమర్థత మరియు సమాజశాంతి, శాంతి భద్రతలు మెరుగుపడే అవకాశం ఉంటుందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం రోజు ఉదయం బైరంకొండ గ్రామంలో గ్రామ ప్రజలతో రైతు వేదిక వద్ద సీసీ కెమెరాలు ఆవశ్యకత వాటి ఉపయోగాలు ప్రజలకు గ్రామ పెద్దలకు ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది వివరించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో, పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల సీసీ కెమెరాలు నేరాలను అడ్డుకట్ట వేస్తాయని చుట్టూ కెమెరాలు ఉన్నాయని తెలుసుకొని దొంగతనాలు ఇతర అసాంఘిక నేరాలు జరగకుండా అరికట్టవచ్చని తెలిపారు. గ్రామాలలోని ప్రధాన మార్గాలలో, చౌరస్తాలలో సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షించడం ద్వారా అక్కడ భద్రత మెరుగుపడుతుందని తెలిపారు. సీసీ కెమెరాలు ద్వారా నమోదైన వీడియోలు ఆధారంగా చాలా మంది నేరస్తులను పట్టుకోవడం జరిగిందని, వీడియోల ఆధారంగా నేరస్తులను సులభంగా గుర్తించవచ్చు అని తెలిపారు. గ్రామాల్లోని సీసీ కెమెరాలను పోలీస్ స్టేషన్ లో జియో ట్యాగ్ చేయడం వల్ల గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే త్వరితగతిన చేరుకొని శాంతి భద్రతలు పరిరక్షించవచ్చని ఎస్ఐ గారు సూచించారు. కావున ప్రతి ఒక్కరు గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అంత భద్రత కల్పిస్తుందని ఎస్ఐ గారు తెలిపారు. గ్రామ పెద్దలందరూ సానుకూలంగా స్పందించి త్వరలో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని ఎస్సై హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఐ గాయత్రి, గ్రామ పెద్దలు సాయబ్బన్న, వాది రాజు, భీమ్, సిద్ధిరాం రెడ్డి, రామ్ చందర్, రామకృష్ణ గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డీఎస్పీ లింగయ్య





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** స్థానికంలోని పిఎస్ సునంద మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ లో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ శెట్టి ద్వితీయ పుత్రిక నిద్యాతి మొదటి జన్మదినాన్ని పురస్కరించుకుని దాదాపుగా 2500/- రూపాయల విలువగల బిఎండి పరీక్షను 150 నుండి 200 మంది రోగులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ పేట డి.ఎస్.పి లింగయ్య హాజరయ్యారు తన కూతురు జన్మదిన సందర్భంగా ఇలాంటి ఉచిత వైద్య సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా ఆదర్శనీయమని చిన్న వయస్సులోనే స్వంత భవనాన్ని నిర్మించి మారుమూల ప్రాంతమైన నారాయణ పేటలో వైద్య సేవలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని డా. ప్రసాద్ శెట్టిగారి లాంటి యువ వైద్యులు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని లింగయ్య అన్నారు. అలాగే పరీక్షలు చేసుకున్న రోగులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రసాద్ శెట్టి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీస్సులు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన సుధా బేగం (45) అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొట్ర కాంగ్రెస్ నాయకులు పోనుగోటి రవీందర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కడారి శ్రీనివాస్ యాదవ్, కడారి వీరేంద్ర, రవికుమార్, శివరాణి, లక్ష్మమ్మ, ఆలీ, బషీరో ద్దీన్, ఆంజనేయులు, దస్తగిరి, కొప్పు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డి కి ఘన సన్మానం..



**వెల్దండ మేజర్ న్యూస్ :** టాస్క్ సి ఓ ఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి గారిని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని టాస్క్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి వేద పండితులు ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన గుండాల అమ్మ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి అక్కడ నూతనంగా సుమారు 20 లక్షల రూపాయలతో అతిథి గృహం నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు సన్మాన కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి. దేవాలయ కమిటీ చైర్మన్ సందీప్ రెడ్డి, కమిటీ సభ్యులు అంజయ్య. లింగం. అర్చకులు కృష్ణయ్య, నరహరి. శివ ప్రసాద్. సురేష్ . సంతోష్, ఈవో ప్రసాద్ .శ్రీకాంత్ రెడ్డి, మిరియాల రాజయ్య. తదితరులు ఉన్నారు.

### జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో ఐజ మండల క్రీడాకారుల ప్రతిభ



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లాస్థాయి అండర్ 14 అండర్ 17 సంవత్సరాల బాలుర వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఐజ మండల క్రీడాకారులు అండర్ 17 సంవత్సరాల బాలుర విభాగంలో మొదటి బహుమతిని గెలుపొందారు. ఈ కార్యక్రమంలో బషీర్ పిడి, సతీష్,పిడి, పియిటి లు రఘు ,ధర్మ తేజ ,సుబ్బన్న ,సూర్యచంద్ర పాల్గొన్నారు.

### మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం స్వచ్ఛత హి కార్యక్రమం 2024 లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్ చేయించిన మునిసిపల్ ఛైర్మెన్ చిన్న దేవన్న , కమీషనర్ లక్ష్మా రెడ్డి లు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం ను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం కార్మికులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి మెడికల్ ఆఫీసర్,సిబ్బంది,మరియు కార్మికులు ఉన్నారు.

### ఏకగ్రీవంగా పిఆర్టియు టీఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ పిఆర్టియు టీఎస్ ఉపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం శనివారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాత మండల కార్యవర్గాన్ని రద్దు చేసి 2024-26 సంవత్సరాలకి నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల కార్యక్రమానికి ఎస్. రామచంద్రయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించగా నాగేశ్వర్ రెడ్డి ఎన్నికల పరిశీలకునిగా వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులు ఎస్. వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. **నూతన మండల కార్యవర్గం: అధ్యక్షులు:** శ్రీ వసంతపురం రాజు, **ప్రధాన కార్యదర్శి:** శ్రీ నాయిని విష్ణువర్ధన్ నాయుడు, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీ ఎన్. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ బి. నరేష్, శ్రీ ఎస్.సుధాకర్, శ్రీ కె. దామోదర్ బాబు, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పృథ్వీమాత, కార్యదర్శులు ప్రదీప్, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్, మహిళా కార్యదర్శిగ శ్రీమతి లావణ్య ఎంపిక కావడం జరిగింది.

### కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: హన్వాడ మండలం లోని వేపూర్ గ్రామానికి చెందిన బి.శివకుమార్ అనారోగ్యం తో మరణించారు ఆ విషయం మండల నాయకులతో తెలుసుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం రోజు శివకుమార్ ఇంటికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శివకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు రఘు, వెంకటాద్రి , వై అచ్చన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**కృష్ణ మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై నవీద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించి మాట్లాడారు. సైబర్ కేటుగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలు ఎంచుకొని వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆన్లైన్ లాటరీలు, బహుమతులు గెలిచారని వచ్చే ఫోన్ కాల్స్ ను నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాల వల్ల అనేక మంది అమాయక ప్రజలు మోసపోయి తమ డబ్బులు పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం నెంబర్లు,ఓటీపి ని ఇతురులతో బహిర్గతం చేయవద్దన్ని సూచించారు. వాట్సాప్ ,ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనుమానిత లింకులను, ఏపీకే ఫైల్స్ ను ఓపెన్ చేయరాదని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు చిన్నతనం ఉండే చదువుపై శ్రద్ధ కనబరచి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. పాఠశాలలో ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని ఎవరైనా ఎలాంటి వేధింపుల గురిచేసిన వెంటనే 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్ని ఎస్సై తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోనుకు దూరంగా ఉంటూ , సెల్ ఫోను నూతన విషయాలు ,నాలెడ్జ్ పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలని, రీల్స్, వీడియోలు చేస్తు సమయాన్ని వృధా చేసుకోకూడదని వివరించారు. సైబర్ మోసాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్ని ఎస్సై నవీద్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేందర్ , పోలీస్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, రామస్వామి, ఉపాధ్యాయు బృందం ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** శనివారం మండల పరిధిలో అల్లిపురం గ్రామంలో భగత్ సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. భగత్ సింగ్ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ మరియు పెన్సిల్ లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు కావాల్సిన ప్లేయింగ్ కీట్స్ ను మరియు ప్రొఫెసర్ దివంగత జయశంకర్ చిత్రపటాని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘువర్ధన్ గౌడ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి సత్యవతి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ బేగం భగత్ సింగ్ యువసేన అధ్యక్షులు అనిల్ గౌడ్, ఉపాధ్యక్షులు టి.తిరుపతి భగత్ సింగ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

### బాలసభ నిర్వహణ-విద్యార్థుల ప్రతిభ



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి నెలలో చివరి శనివారం నాడు నిర్వహించే బాలసభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ బాలసభలో ఒకటి నుండి 20 ఎక్కాలు అనర్ఘళంగా చెప్పే విద్యార్థులు, తెలుగు పద్యాలను రాగయుక్తంగా పాడే విద్యార్థులు, ఇంగ్లీష్ పోయెమ్స్ రిథమిక్ గా పాడే విద్యార్థులు తమ ప్రతిభను అందరి ముందు ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమానికి పాఠశాలప్రధానోపాధ్యాయులు దండే గౌరీశంకర్ అధ్యక్షత వహించగా, న్యాయనిర్ణేతలుగా సంపత్ కుమార్,జయరాజు, యువరాజు, రాజేందర్, వ్యవహరించగా కార్యక్రమ నిర్వహణను కొండాపురం ప్రతాప్ చేశారు.

### మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామానికి చెందిన భీమమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్వ శ్రీనివాసులు,పెద్దపల్లి అల్వాల రాజశేఖరరెడ్డి,టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి, దడవాయి నర్సింహులు, గుడ్డెందొడ్డి నర్సింహులు,నెట్టెంపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి శ్యామ్, రాముడు,కుర్వ గోవింద్,జగదీష్,నాగరాజు, నాగర్ దొడ్డి రమేష్,మల్లేష్,కుర్వ వెంకటన్న తదితరులు మృతురాలి దేహాన్నికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు.

## రాజీమార్గమే - రాజమార్గం

**- కక్షిదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి..**
**- చిన్నచిన్న గొడవలు పడి కేసుల దాకా వెళ్లడం సరైనది కాదు..**
**- జిల్లా స్టేషన్స్ జడ్జి ఎం ఆర్ సునీత**
**- విజయవంతమైన వైద్య శిబిరం**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కక్షిదారులు రాజి మార్గం ద్వారా కోర్టు కేసులు పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ సరైన వేదిక అని వనపర్తి జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ యం.ఆర్. సునీత సూచించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు శనివారం ఉదయం వనపర్తి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ తో పాటు ప్రపంచ డెఫ్ డే (వినికిడి లోపం) కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు, ఉచిత ఈ.ఎన్.టి చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయవాదులు, అడ్వకేట్లతో పాటు జాతీయ లోక్ అదాలత్ కు వచ్చిన కక్షిదారులు వైద్య పరీక్షలు, వినికిడి సమస్యలు పరీక్షించుకున్నారు. ఈ సందర్భంగా సెషన్స్ జడ్జి మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలు, బ్యాంక్ రుణాలు, భార్యా భర్తల కేసులు, సివిల్ కేసులు వంటి వాటివల్ల మనశ్శాంతి లేకుండా ఉంటుందని, ఇరువురు కక్షిదారులు ఒక్క అడుగు కిందికి దిగి రాజీపడి కేసు ఉపసంహరించుకుంటే ఇద్దరికీ మనశ్శాంతి, ఆరోగ్యం ఉంటుందన్నారు. రాజి మార్గం ఉంటే కోర్టు కేసులు లేకుండా ఉండొచ్చని తెలిపారు. కక్షిదారులు అంగీకారానికి వస్తె కేసు పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ చక్కటి వేదిక అవుతుందని తెలిపారు. జిల్లాలోని కక్షిదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ రోజు నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అమర్చింత, వనపర్తి కలిపి 2944 కేసులు రాజి మార్గం ద్వారా పరిష్కారం అయినట్లు తెలిపారు. ఇందుకు గాను 1,00,94,896 ల రూపాయలు కాంపెన్సేషన్ అవార్డు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయ చంద్ర మోహన్ మాట్లాడుతూ మంచి ఆహారం, వ్యాయామం, యోగా ఆచరించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అని సూచించారు. అదేవిధంగా సమాజంలో డి.జే లు అత్యధిక సౌండ్ పొల్యూషన్ వల్ల వినికిడి సమస్యలు వస్తున్నాయని హెచ్చరించారు. రెండు సంవత్సరాల లోపు వయస్సు పిల్లలకు ఏదైనా అనుమానం ఉంటే వినికిడి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి వి. రజనీ, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మోహన్ కుమార్ యాదవ్ వైస్ చైర్మన్ కృష్ణయ్య, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బండారి శ్రీలత, రెండవ జూనియర్ సివిల్ జడ్జి వై. జానకి, బా, ఉత్తరయ్య, శ్రీదేవి, అడ్వకేట్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం లోనే గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుంది - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** ఇందిరమ్మ రాజ్యం లోనే గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం, రామన్న పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి గ్రామస్థాయి లోనే బీజం పడాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో పదవతరగతి, ఇంటర్,డిగ్రీ చదివిన యువతకు త్వరలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో చేర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యశోద, పిఆర్ఎఇ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై. అచ్చన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, నాయకులు శ్రీశైలం యాదవ్, రఘుపతి రెడ్డి, యాదన్న యాదవ్, గోపాల్, కృష్ణయ్య, అంజి, చంద్రయ్య పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య తీర్చేందుకు నిధులు మంజూరు

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో జరిగే శ్రీ కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో చర్చించి జిల్లా కలెక్టర్ నిధులనుంచి బ్రహ్మోత్సవాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి గాను 34 లక్షల నిధులను మంజూరు చేయించారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు మంచినీటి సమస్యలు రాకుండా ఉండేందుకు నిధులు మంజూరు చేసేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ ను శ్రీ కురుమూర్తి స్వామి భక్తుల తరఫున దేవస్థాన ఈవో మదనేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలి - కలెక్టర్ బదావత్ సంతోష్



**వంగూరు మేజర్ న్యూస్ :** సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న అభివృద్ధి చివరి దశ నిర్మాణ పనులను అత్యంత వేగంగా రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి లైబ్రరీ, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామ పంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, వెటర్నరీ హాస్పిటల్, రైతు వేదికలో జరుగుతున్న పనులను పరిశీలించి, పనుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం హెలిపాడ్ స్థలాన్ని సైతం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ భవన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్ల విస్తరణ, లైటింగ్, సోలార్ విద్యుత్ వంటి అభివృద్ధి పనులను రానున్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్మాణాల వారీగా అధికారులను కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఏ ఏ దశలో ఏ పనులు జరుగుతున్నాయని, వాటిని రానున్న ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారన్న విషయాలను కలెక్టర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. చివరి దశలో కొనసాగుతున్న నిర్మాణ పనులన్నీటిని అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సోలార్ విద్యుత్ పనులను రేపటి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామంలోని ప్రతి ఇంటి పైకప్పు పై సోలార్ ప్లేట్ల బిగింపు పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులన్నీ దసరా లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దసరా నాటికి కొండారెడ్డిపల్లి గ్రామం రాష్ట్రంలోనే ఒక మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న దేవాలయ పనుల పురోగతి తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. దసరా పండుగ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామంలోని అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని, అందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనుల నోడల్ అధికారి డాక్టర్ జి వి రమేష్, పిడిడిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, మాజీ జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి, పండితు రావు వివిధ శాఖల జిల్లా మండల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు మాయమైన ఘటనపై విచారణ చేపట్టాలి

### కెమెరాలు ఎత్తుకెళ్లిన సిబ్బందిపై పోలిస్ కేసు పెట్టాలి

### బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీసీ కెమెరాలు మాయమైన ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కోరారు. ఈమేరకు శనివారం వనపర్తి అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ను ఆయన కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినయ్ ప్రభు గత మూడు నెలలుగా విధులకు హజరు కాకుండా ఇంటివద్దకే హజరు రిజిస్టరు తెప్పించుకుని సంతకాలు చేసి జీతం తీసుకుంటున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని గురువారం కలెక్టర్ ఆదర్శ్ సురభి కి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సాక్ష్యాలు దొరకకూడదనే ఉద్దేశంతోనే శుక్రవారం కెమెరాలు మాయం చేసినట్లు వినయ్ ప్రభు పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోనే ఇలా జరగడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైందని, ఈ ఘటనపై త్వరితగతిన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, బాలరాజు యాదవ్, భరత్,మహిందర్ నాయుడు, శివ గౌడ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర లో హైడ్రా పైన ప్రజలకు న్యాయం చేసే విధంగా ఉండాలని తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినా గ్రామస్తులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని మల్లెల పాపయ చెరువులో ఉన్న సర్వే నెంబర్ 544. అయితే మిగితా పట్ట భూములు,కూడా ఉన్నాయి హైడ్రా ధికారులు గమనించి అందరినీ నష్ట పరిచేలా.కాకుండా దేవరకద్ర లో గత ఎన్నో సంవత్సరాలుగా ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టి కట్టుకున్న వారు ఇండ్లు, ప్లాట్లు భూములు ప్రజలు కొలిపోయే అవకాశం ఉంది.అని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పట్ట సర్వే నెంబర్లలో ఉన్న భూములు, ప్లాట్లు, ఇండ్లును కాపడవల్సింది గా దేవరకద్ర తహసిల్దార్ గారిని కలిసి వినతి పత్రం అందచేసిన దేవరకద్ర ప్రజలు. యువ నాయకులు యుగంధర్ రెడ్డి.కాలనీవాసులు ప్రజలు కలిసి తహసిల్దార్ కు తెలిపారు.తహసిల్దార్ స్పందిస్తూ, న్యాయ పరంగానే చర్యలు ఉంటాయి అని పట్ట భూమి ప్లాట్లు కలిగిన వారికి ఎటువంటి ఇబ్బందీ కలిగించబోము మల్లెల పాపయ్య కుంట సర్వే నెంబర్ ప్రకారం ఏడి వరకు ఉందో ఆడి వరకు స్థలాన్ని పరిశీలించి అని రకాలుగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు కావున మండలంలోని గ్రామాలలోని సమస్యలు ఏమైనా ఉంటే ఫిర్యాదు చేయగలరని వారు తెలియజేశారు.

## మండల నూతన విద్యా అధికారి మురళీకృష్ణ కు సన్మానం



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మండల ట్రస్మా మండల ప్రైవేట్స్కూల్ అధ్యక్షులు వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు అందరు కలసి మండల నూతన విద్యాధికారి నియమితులైన మురళీకృష్ణ జిహెచ్ఎం కు శనివారం మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయనకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి విక్టరీ స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్ గౌడ్ సాందీప స్కూల్ కరస్పాండెంట్ కాంతయ్య అలాగే వివేకానంద స్కూల్ కరెస్పాండెంట్ రాజన్న గ్లోబల్ స్కూల్ కరెస్పాండెంట్ నవీన్ కుమార్ రెడ్డి కురుమూర్తి స్కూల్ కరెస్పాండెంట్ మల్లేష్ గీతాంజలి స్కూల్ కరెస్పాండెంట్ శ్రీను మరియు సి ఆర్ పి లు లు విజయసింహ ప్రవీణ్ మజర్ కవిత పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా 176 కేసులు రాజీ



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్అదాలత్ విజయ వంతమైంది. వివిధ విభాగాలలో అపరిష్కృతంగా ఉన్న 176 కేసులు పరిష్కారమయ్యాయి. అందులో 24 క్రిమినల్, 1 సివిల్, 147 అడ్మిషన్ ప్రీలిటికేషన్, 4 బ్యాంకు పీఎల్ సి కేసులున్నాయి. ఈ సందర్భంగా ఆత్మకూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శిరీష మాట్లాడుతూ.. కక్షిదారులు రాజీ పడే కేసులను లోక్అదాలత్లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ లో ఇచ్చే తీర్పు తుదితీర్పుగా ఉంటుందన్నారు. కంపౌండబుల్, బ్యాంక్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులను రాజీ చేసుకునేవారు లోక్ అదాలత్ను ఉపయోగించుకోవాలని కోరారు. రాజీ మార్గమే రాచ మార్గమని జడ్జి ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ గౌడ్, సీనియర్ న్యాయ వాదులు వై తిప్పారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, జీకే రాములు, దివాంజి అశోక్ కుమార్ రావ్, వై విజయ భాస్కర్ రెడ్డి, మొగిలి గంగాధర్ గౌడ్, ముక్తేశ్వర్, శంకర్ లింగం తదితరులు ఉన్నారు.

## కార్మికులకు పిపి ఈ కిట్లు అందజేత



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత ఈ సేవ లో భాగంగా మున్సిపల్ చైర్మన్ %ా%, మనోరమ ,కమిషనర్ %ూ%,సరస్వతి వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి , ఈరోజు భద్రత సామాగ్రి యంత్రాల వినియోగం మరియు సాంఘిక సంక్షేమ పథకాల అనుసంధానం పై శిక్షణ పి పి ఈ కిట్లు కార్మికులకు అందజేయడం జరిగినది పారిశుద్ధ కార్మికులకు బీమా ఇన్సూరెన్స్ సంవత్సరం సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని అవగాహన చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు నితీష్ , నరసింహ , షేక్ష ,వెంకట్ రాములు గారు ఆంజనేయులు, రామకృష్ణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మద్దిలేటి , మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డిఓ చేత స.హ చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ , నారాయణపేట అసెంబ్లీ అద్యక్షులు గణేష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను నారాయణపేట జిల్లా ఆర్డీఓ మధుమోహన్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరవ అర్డిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా సభ్యులు గజలప్ప అసెంబ్లీ నాయకులు సందకృష్ణ, మద్దూరు మండలం అద్యక్షులు వెంకటప్ప ఉపాధ్యక్షులు మురలి,రవి నాయక్ సదానందం కాటి రవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా..

**- ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంగం అధ్యక్షుడు ఎన్ పి వెంకటేష్..**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంపీ వెంకటేష్ ను తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు చింతకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా ఎన్ పి వెంకటేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారని కానీ వారికి సరైన అవకాశాలు లేకపోవడంతో వాళ్ళు క్రీడల్లో రాణించలేకపోతున్నారని చెప్పారు.. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు క్రీడల్లో చాలా నైపుణ్యం కలిగి ఉన్నారని కానీ వారికి సరైన వేదిక సరైన గురువు లేకపోవడం వల్ల వాళ్లలోని ప్రతిభ బాహ్య ప్రపంచానికి తెలియడం లేదని అన్నారు... ఇందుకోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడే క్రీడ పోటీలు నిర్వహించి పేద విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం తన బాధ్యతగా ముందుకు సాగుతానని ఎన్ పి వెంకటేష్ భరోసా కల్పించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం కార్యవర్గ సభ్యులు యాదయ్య ,మోహన్ దాస్, రఘు, రామ్ కొండ, రాజు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి - యం.బాల నరసింహ




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** 12 ఏళ్ల పసితనంలోనే దేశం గురించి ఆలోచించిన దేశభక్తుడు, పోరాట యోధుడు భగత్ సింగ్ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం.బాల నరసింహ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్, ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ, జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశముని ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, అధ్యక్షత వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ,12 ఏళ్ల వయసులో భారతీయులు అమరులైన జలియన్వాలాబాగ్ సందర్శించి ప్రభావితుడయ్యారన్నారు. మహాత్మా గాంధీ, బాలగంగాధర్ తిలక్ తదితర నాయకులు దేశం కోసం పోరాడుతుండగా భగత్ సింగ్, ఆజాద్, చంద్రశేఖర్, రాజ్గురు, సుఖదేవ్ పోరాట మార్గాన్ని ఎంచుకున్నారన్నారు. స్వాతంత్రం కావాలని బ్రిటిష్ పార్లమెంటుపై భగత్ సింగ్ పొగ బాంబులు విసిరి పారిపోకుండా పట్టుబడి, స్వరాజ్య ఆకాంక్షను చాటారన్నారు. తీహార్ జైల్లో పెట్టి ఎన్నో ఇబ్బందులు గురిచేసిన క్షమాభిక్ష కొరితే వదిలిపెట్టే అవకాశం ఉన్నా, ఆ పని చేయలేదని దేశం కోసం ఉరికోయ్యను ముద్దాడటానికే సిద్ధపడ్డారన్నారు.తన తల్లిదండ్రులు క్షమాభిక్ష కోరేందుకు కూడా అంగీకరించని త్యాగశీలి, పోరాటయోధుడు భగత్ సింగ్ అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన దేశభక్తుడు, పోరాటయోధుడు భగత్ సింగ్ అని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మార్పు కోసం, ప్రజల సమస్యలపై పోరాడాలని ఏం బాల్ నరసింహ ఆశయాలను ముందుకు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, ప్రేమ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశముని ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశముల శివకృష్ణ, వాడాల బాల పిరు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, తిరుపతయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అబ్కారీ సూపరింటెండెంట్ కార్యాలయంలో సిసి కెమెరాలు మాయం





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీసీ కెమెరాలు మాయమైన ఘటన జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినయ్ ప్రభు గత మూడు నెలలుగా విధులకు హాజరు కాకుండా జీతం తీసుకుంటున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని గురువారం బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కలెక్టర్ ఆదర్శ్ సురభి కి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సాక్ష్యాలు దొరకకూడదనే ఉద్దేశంతోనే శుక్రవారం కెమెరాలు మాయం చేసినట్లు వినయ్ ప్రభు పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు.

## కాస్ట్ అఫ్ కల్టివేషన్ స్కీం పై అవగాహన



**వనపర్తి రురల్, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ నుండి కాస్ట్ అఫ్ కల్టివేషన్ స్కీం డైరెక్టర్ డాక్టర్ కే సుహాసిని, అసిస్టెంట్ స్టాటిస్టిషన్ టి ఎం దినేష్ , ఫీల్డ్ సూపెర్వైసర్ సుమన్ డేటా వెరిఫికేషన్ లో భాగాంగ ఈ రోజు వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో సుగూరు అంజన్ వరి పొలానికి వెళ్లి సందర్శించి నారుమడి నుండి చిరుపొట్ట దశ వరకు అనగా 60 రోజుల వరి పొలమునకు రైతు వెచ్చించిన అన్ని ఖర్చుల వివరాలు అడిగి తెలుసుకొని దాని లోని మెళుకువలు రైతుకు సూచించారు సన్న రకం, దొడ్డు రకం తేడాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ కే సుహాసిని మాట్లాడుతూ ఈ సెంటర్ ఏ ఈ ఓ జగన్ చిట్యాల గ్రామం లో ప్రతి రోజు ఈ గ్రామం లోని రైతుల వద్దకు వచ్చి డేటా సేకరిస్తామని తెలిపారు . చిట్యాల గ్రామానికి రావటానికి ముందు ఆర్ ఏ ఆర్ ఎస్ పాలెం లో జోనల్ మీటింగ్ నిర్వహించామని పేర్కొన్నారు ఈ మీటింగ్ లో ప్రతి సెంటర్ కి సంబందించిన ఏ ఈ ఓ వారి వారి ఫీల్డ్ నోటుబుక్ డేటా లోని లోటుపాట్లు పరిశీలించి కొన్ని సూచనలు ఇచ్చారు.

## రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలి. - మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం



**లింగాల, మేజర్ న్యూస్ :** రైతు రుణమాఫీ పేరుతో అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ రైతులందరికీ రెండు లక్షల రుణాల ను మాఫీ చేయకుండా కాలయాపన చేయడం తగదని బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి సలేశ్వరం అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణం తీసుకున్న ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా సంపూర్ణంగా రుణమాఫీ వర్తింప జేయాలని అన్నారు. రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ జరిగి తీరుతుందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పినప్పటికీ, వాస్తవ రూపంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందుకు విరుద్ధంగా వ్యవహరి స్తున్నదని ఆయన ఆరోపించారు.ఒకవైపు తెలంగాణలో పూర్తి రుణమాఫీ జరగాలంటే 31 వేల కోట్ల రూపాయలు అవసరమని రాష్ట్ర ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నప్పటికీ నిధులు కేటాయించినవి 18 వేల కోట్లు మాత్రమేనని ఆయన చెప్పారు.కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చి కనీసం 50% మంది రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ పై రైతులు ఆగ్రహంతో ఉన్నారని రైతు వ్యతిరేక ప్రభుత్వం గద్దె దిగే వరకు బిజెపి పార్టీ రైతుల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యమ నేతకు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో దక్కిన గొప్ప అవకాశం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు ప్రముఖ న్యాయవాది శ్రీ గంగాపురం రాజేందర్ ని నాగర్ కర్నూల్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణ ఉద్యమం లో మరియు అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా నిరంతరం కష్టపడి పని చేసినటువంటి నాయకుడికి దక్కిన గొప్ప గౌరవం.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి వెన్నంటునే ఉంటూ అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం వారి అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం గెలుపే లక్ష్యంగా పనిచేసినటువంటి ఉద్యమ నాయకుడుకి అభినందనలు గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తే ఇది ప్రజా ప్రభుత్వం తెలంగాణ మలిదశ ఉద్యమకారులను గౌరవిస్తూ వారికి సముచిత స్థానం కల్పిస్తున్నటువంటి మన ప్రజా ప్రభుత్వం అని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.

## రానున్నది బీసీల రాజ్యం...!

- రేవంత్ రెడ్డి చివరి ఓసి ముఖ్యమంత్రి - రాజ్యాధికారంతోనే బీసీలకు న్యాయం
- 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తాం - కుల గణన కాంగ్రెస్ చేసి తీరుతుంది
- ఓట్లు మనవి సీట్లు వాళ్ళవి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమని, రేవంత్ రెడ్డి చివరి ఓసి ముఖ్య మంత్రి అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం, అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో సమగ్ర కుల గణన, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ బిసి మహా ధర్నా ఏర్పాటు చేశారు, ఈ మహా ధర్నా కార్యక్రమం తెలంగాణ బిసి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, పల్లె రవికుమార్, తో పాటు పలువురు నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, బీసీలకు మద్దతుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉప్పల వెంకటేష్ సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ వచ్చేది బీసీల సర్కార్ అని, రాజ్యాధికారంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఒక్క బీసీ ముఖ్యమంత్రి కూడా కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఓట్లు మనవి సీట్లు వాళ్ళవి అని ఇకనుండి వాళ్ళ ఆటలు సాగనివ్వమన్నారు, 54 శాతం ఉన్న బీసీలు చట్టసభల్లో నలుగురు మాత్రమే ఉన్నారన్నారు, నాలుగు శాతం ఉన్న ఓసీలు 40 మంది చట్టసభల్లో ఉన్నారని గుర్తు చేశారు, బీసీలందరూ ఐక్యమై మన ఓట్లు మనం వేసుకుంటే రాజ్యాధికారం మన చేతుల్లోకి వస్తుందన్నారు, మనకు రాజ్యాధికారం వస్తే ఎవరిని అడుక్కునే పరిస్థితి ఉండదన్నారు, బీసీలందరూ ఏకమై ఉద్యమించే సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు, బీసీలందరూ ఏకతాటిపై వచ్చి హక్కులను సాధించుకోవాలని సూచించారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాహుల్ గాంధీ సిద్ధంగా ఉన్నారన్నారు, ఎన్ని అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ కుల గణన చేసి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు, అంతకు ముందు ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కుల గణన జరగాలన్నారు, పెత్తందారి వ్యవస్థను నిర్మూలించాలని పిలుపునిచ్చారు, ఏ రంగంలో చూసిన బీసీలకు అన్యాయం జరుగుతుందని, ఇకనుండైన బీసీలు కలిసికట్టుగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సదానందం గౌడ్, మేకల రాజేందర్, గోపాల్, వెంకటయ్య గౌడ్, రమేష్ చారి, సైదులు యాదవ్, పందు గౌడ్, గణేష్, పెద్ద సంఖ్యలో బీసీలు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధిపై అవగాహన ఎంతో అవసరం - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రేబీస్ వ్యాధికి చికిత్స లేదని, రేబీస్ వ్యాధి నివారణపై విస్తృత అవగాహన ఎంతో అవసరమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం ప్రపంచ జూనోసిస్ (రేబిస్) దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత రేబీస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులలో అత్యంత ప్రమాదకరమైన వ్యాధి రేబీస్ వ్యాధి అని అన్నారు, ఈ వ్యాధికి చికిత్స లేనందున నివారణ ఒక్కటే మార్గమన్నారు. రేబీస్ వ్యాధి పట్ల పెంపుడు కుక్కల యజమానులకు విస్తృత అవగాహన కల్పించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. పెంపుడు కుక్కల యజమానులు అందరు తప్పనిసరిగా తమ కుక్కలకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాను క్రమం తప్పకుండా వేయించాలన్నారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో కుక్కల జోలికి వెళ్లరాదని, కుక్కలను హింసించరాదని, కుక్క కాటుకు గురైనప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. పిల్లలు కుక్కల జోలికి వెళ్లరాదని, కుక్కలు దాడి చేసినప్పుడు చేయవలసిన పనులను, కుక్క కాటు చేయవలసిన పనులను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వీధి కుక్కల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు కుక్క కాటువల్ల జరిగా అనర్థాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు, ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. హార్ట్ స్ట్రోక్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల విద్యార్థులకు డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి వివరించారు. అంతకుముందు కలెక్టర్ కల్వకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనా వంటశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల వండే మధ్యాహ్న భోజన నాణ్యతతో పాటు రుచికరంగా ఉండాలని వంట మనుషులను ఆదేశించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్యం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి, వి, రమేష్, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్, కమిషనర్ మహమ్మద్ షేక్, తాహసిల్దార్ ఇబ్రహీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పోలికపాడు గ్రామానికి చెందిన మిట్ట కడప బాలమ్మ (50) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి అశోక్ రెడ్డి పార్టీ అధ్యక్షులు వడ్డేమాన్ వెంకటస్వామి ఉపాధ్యక్షులు ఏదుట్ల రవి యూత్ కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పి అబ్దుల్లా గువ్వల చెన్నయ్య వడ్డేమాన్ నాగయ్య సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎం ప్రవీణ్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## డీఎఫ్ఓ రోహిత్ గోపిడి ని కలిసిన యాదవ సంఘం నేతలు

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** డీఎఫ్ఓ రోహిత్ గోపిడిని శనివారం వారి కార్యాలయంలో యాదవ సంఘం నేతలు కలిసి గొర్రె కాపరుల సమస్యలను



తెలపగా స్పందించిన డిఎఫ్ గొర్రె కాపరుల సమావేశం ఏర్పాటు చేయండి సహకరిస్తానని యాదవ సంఘం నేతలకు చెప్పారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో డీఎఫ్ రోహిత్ గోపిడిని ఆ సంఘం నాయకుడు కాశన్న యాదవ్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు అఖిల భారత యాదవ మహాసభ రామలింగ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పదర జబ్బు వెంకటేష్ యాదవ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాల మల్లయ్య యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షులు అమ్రాబాద్ మండలం దొడ్ల మహేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అచ్చంపేట పట్టణం శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం తాలూకా యువ నాయకులు మల్లేష్ యాదవ్, యాదవ సంఘం నాయకులు జిటి యాదవ్ యాదవ సంఘం నాయకులు పదరా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757